పేదలకు వైద్యమందించడమే ధ్యేయం

- పీఏపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు
- సొంత ఖర్చులతో ఉచితంగా మందుల పంపిణీ
- సేవాభావంతో ముందుకు సాగుతున్న ప్రముఖ వైద్యుడు పాల్వాయి వెంకట్‌రెడ్డి

ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి, జూన్ 19 : వైద్యం వ్యాపారంగా మారుతున్న తరుణంలో ఉన్నత వైద్య విద్యను అభ్యసించి, ప్రముఖ వైద్యుడిగా రాణిస్తున్నప్పటికీ తాను పుట్టి పెరిగిన ప్రాంతానికి సేవ చేయాలనే తపనతో మండల ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు సూర్య ఆస్పత్రి అధినేత పాల్వాయి వెంకట్‌రెడ్డి. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆస్పత్రి నిర్వహిస్తూనే.. కొంత సమయాన్ని తమ ప్రాంత ప్రజలకు కేటాయిస్తూ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తూ వందలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. నల్లగొండలో కార్పొరేట్ స్థాయిలో వైద్యశాలను ఏర్పాటు చేసినప్పటికీ కరోనా కాలంలో తక్కు ఫీజుతోనే వైద్యం అందించి అనేక మంది ప్రాణాలు కాపాడారు. దాంతో పాటు తాను పుట్టి పెరిగిన పీఏపల్లి మండలాన్ని వైద్య పరంగా దత్తత తీసుకొని ప్రతి ఆదివారం ఏదో ఒక గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల వివేకానందుడి జయంతి సందర్భంగా మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి 10 మంది వైద్యుల బృందంతో ప్రజలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దాంతో పాటు గ్రా మంలోని యువకులను ఏకం చేసి రక్తదాన శిబిరాలు కూడా నిర్వహించారు. ఇప్పటికే మండలంలోని బాలాజీనగర్, మునావత్ తండా, దుగ్యాల, తిరుమలగిరి, మేడారం, మల్లాపురం, నల్లగొండ పరిసర గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. భవిష్యత్తులో కూడా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలను ఆరోగ్య వంతులుగా మార్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. దాంతో పాటు జిల్లా కేంద్రంలోని సూర్య ఆస్పత్రిలో ఈ ప్రా ంత ప్రజలకు ఉచిత కన్సల్టేషన్ అందిస్తున్నారు. నల్లగొండ రివర్ నిమ్స్‌లో ఇప్పటివరకు పదుల సంఖ్యలో ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించారు.

నాకు ఉచితంగా ఆపరేషన్ చేసినరు

నేను కొంత కాలంగా గర్భసంచిలో సమస్యతో బాధపడ్డాను. నా భర్త మృతి చెందడంతో ఆర్థిక సమస్యలతో ఆపరేషన్ చేయించుకోలేక పోయాను. ఇటీవల సూర్య ఆస్పత్రికి వెళ్లి వెంకట్‌రెడ్డి సార్‌ను కలిసి నాబాధలు చెప్పుకున్నాను. ఆయన నల్లగొండ రివర్ నిమ్స్ ఆస్పత్రిలో నాకు ఉచితంగా ఆపరేషన్ చేశారు. కేవలం మందులు, పరీక్షలకు తక్కువ ఖర్చుతో బయటకు వచ్చాను. తర్వాత కూడా డాక్టర్ ఫీజు లేకుండానే సూర్య ఆస్పత్రిలో వైద్యం చేశారు. మాలాంటి పేదవాళ్లకు వెంకట్‌రెడ్డిసార్ అండగా ఉండడం చాలా సంతోషం.

- ఒట్టె మల్లమ్మ, పీఏపల్లి

అందరికీ ఆరోగ్యమే లక్ష్యం

చాలా మంది ఆర్థిక స్థోమత లేక డాక్టర్లకు చూపించుకోవట్లేదు. దాంతో వారికి సకాలంలో వైద్యం అందక ప్రాణాల మీదికి వస్తున్నది. ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి వైద్యం అందించడం ద్వారా ఆరోగ్యవంతులుగా మార్చాలనే లక్ష్యంతో పీఏపల్లి మండలాన్ని వైద్య పరంగా దత్తత తీసుకున్నాను. మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి గడపకూ వైద్య అందించాలనే లక్ష్యంతో కొంత సమయాన్ని కేటాయించి గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నాను. మండలంలో అత్యధికంగా ఉన్న గిరిజనులకు వైద్యం అందించడంతోపాటు ఆరోగ్య పరమైన సలహాలు సూచనలు చేస్తున్నాను. బాల్య వివాహాలు, భ్రూణహత్యలు, శిశు విక్రయాలపై వారికి అవగాహన కల్పిస్తున్నాం. త్వరలో వద్దిపట్లలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తాం.

-డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి, సూర్య ఆస్పత్రి నల్లగొండ

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన శాలిగౌరారం నాయకులు

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకుడు

శాలిగౌరాం, జూన్ 19 : బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ మండల నాయకుడు భూపతి ఉపేందర్‌గౌడ్ బుధవారం ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసినట్లు చెప్పారు.

కల్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం

- ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

మాల్,జూన్ 19 : పేదింటి ఆడబిడ్డల వివాహానికి కల్యాణ లక్ష్మి పథకం ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు.చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33 మందికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను దేవరకొండలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో బుధవారం పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు అందని వారు ఆ పథకాల కోసం ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి భవానీపవన్‌కుమార్, వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ జటావత్ హరినాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, నాయకులు కాయితి జితేందర్‌రెడ్డి, ముచ్చర్ల యాదగిరి, ఎరుకల వెంకటయ్య, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కొండల్, యాదయ్య, రాములు, నగేశ్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇంటి పట్టా పంపిణీ

చందంపేట(దేవరకొండ) : దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన మెగావత్ లక్ష్మికి మంజూరైన డబుల్ బెడ్రూం ఇంటి పట్టాను ఎమ్మెల్యే బాలూనాయక్ అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీశైలంయాదవ్, దూదిపాల వేణుధర్‌రెడ్డి, యూనూస్, ఎంపీపీలు జాన్‌యాదవ్, బిక్కునాయక్, కౌన్సిలర్లు హనుమంతు వెంకటేశ్‌గౌడ్, మల్లీశ్వరి, జయప్రకాశ్, రయీస్, పున్న వెంకటేశ్వర్లు, శిరందాసు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 19: 1-19 యేండ్ల లోపు పిల్లలందరికీ అల్బెం డజోల్ మాత్రలు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. నేటి నుంచి ప్రారంభించే నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ వాల్ పోస్టర్‌ను పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా అన్ని గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ఆవాసాల్లో వైద్య సిబ్బంది తిరిగి ఈ మాత్రలను అందించాలన్నారు. వర్షాకాలంలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా అన్ని గ్రామాల్లో వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, ఎంఈఓ బాలాజీనాయక్, వెంకయ్య, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

పదోన్నతుల్లో అసంబద్ధ విధానాన్ని తొలగించాలి'

చెన్నాయిపాలెం పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

త్రిపురారం, జూన్ 19: విద్యాశాఖలో చేపడుతున్న పదోన్నతుల్లో అసంబద్ధ విధానాన్ని తొలగించాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్ కోరారు. ఉపాధ్యాయుల పదోన్నతుల్లో అవలంబిస్తున్న విధానానికి వ్యతిరేకంగా బుధవారం మండలంలోని చెన్నాయిపాలెం పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి కంటే ఎక్కువ పదోన్నతులు వచ్చే ఉపాధ్యాయులను వారి ఐచ్ఛికాలను తీసుకొని మిగిలిన ఖాళీలను వారి తరువాత ఉన్న సీనియర్లతో పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. పక్షం రోజుల సమయం ఇచ్చి తరువాత పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు.

కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, శంకర్‌నాయక్, సుజాత, విజయలక్ష్మి, సత్యనారాయణ, మక్లానాయక్, నర్సింహాస్వామి, శ్రీదేవి, శ్రీనివాస్, దుర్గామల్లేశ్వరి పాల్గొన్నారు.

నల్లగొండలో సోలిస్ యాన్మార్, టయోటా కస్టమర్ మీట్

కస్టమర్ మీట్‌లో పాల్గొన్న ఆయా కంపెనీల ప్రతినిధులు

నల్లగొండ రూరల్, జూన్ 19 : నల్లగొండ పట్టణంలో సోలిస్ యాన్మార్ ట్రాక్టర్స్ , టయోటా కార్స్ ఆధ్వర్యంలో బుధవారం కస్టమర్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టయోటా ప్రొడక్ట్ జనరల్ మేనేజర్ సందీప్ భగత్ సోలిస్ యాన్మార్, జనరల్ మేనేజర్ సౌరవ్ సక్సేనా, స్టేట్ హెడ్ కిశోర్, సరేందర్‌సింగ్, పరమేశ్వర్ రావు, నదీప్ శ్రీరామ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
1) TATA LPT 4223 CRE BS IV
CAB CHASSIS 2019 MODEL
TS 29 TA 0198
DEAL NO AVK01460D
Cell No.9959445310
D.No.797, 1ST FLOOR
Bharath Reddy Complex, Main Road,
Kodada, Suryapet (Dist.) 508206

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
(గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

పాఠ్యపుస్తకాలు అందిస్తున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నందికొండ, జూన్ 19 : పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌లను నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శేషు, ఉపాధ్యాయులు రాజాబాబు, ధనమ్మ, పీఈటీ లక్ష్మి, పీడీ విమల, సీఆర్పీ రమ్య, పాఠశాల చైర్మన్ శ్రీదేవి పాల్గొన్నారు.

ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

త్రిపురారం, జూన్ 19 : మండల కేంద్రంలో ఉన్న గోవిందాంబ సమేత శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తుల విగ్రహాల ఊరేగించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు వచ్చి భజనలు, సంకీర్తనలతో స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కటకం మల్లికార్జున్, పులిజాల విష్ణుకుమార్, ఎల్లయ్యస్వామి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

సాగర్ ఎస్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా సుధాకర్‌రెడ్డి

ఎస్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సుధాకర్‌రెడ్డితో సిబ్బంది

నందికొండ, జూన్ 19 : నాగార్జునసాగర్ ఎస్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా ఎం. సుధాకర్‌రెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో సిబ్బంది అంకిత భావంతో పని చేయాలన్నారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన అసిస్టెంట్ కమాండెంట్ సామేల్ జాన్ హైదరాబాద్‌లోని ఆర్‌బీఐకు బదిలీపై వెళ్లారు. అసిస్టెంట్ కమాండెంట్‌లను శాలువాలు పూల మాలతో సిబ్బంది సత్కరించుకున్నారు. కార్యక్రమంలో డ్యాం ఆర్ఐ భాస్కర్ రెడ్డి, జెన్‌కో ఆర్ఐ ఈశ్వర్, ఎస్ఐలు విజయ్‌కుమార్, నాగేశ్వర్‌రావు, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవికి సన్మానం

నల్లగొండ సిటీ, జూన్ 19 : ఆర్ఎం శ్రీదేవి సేవలు మరువలేనివని ఆర్టీసీ డీవీఎంఓ మాధవి అన్నారు. బదిలీపై వెళ్తున్న ఆర్ఎం శ్రీదేవిని బుధవారం ఆర్టీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండ రీజియన్‌ను శ్రీదేవి అన్ని రంగాల్లో ముందు ఉంచి గుర్తింపు తెచ్చిందన్నారు. ఉద్యోగులతో సానుకూలంగా ఉంటూ వారి సంక్షేమానికి ఎంతో తోడు పాటు అందించారన్నారు. కార్యక్రమంలో డీవీఎం శివశంకర్, ఎల్ఓ ప్రభాకర్,పీఓ వెంకటేశ్, టీసీ శ్యామల,ఏఓ జహంగీర్, మాధవి ఉన్నారు.

100 మందికి వైద్య పరీక్షలు

నకిరేకల్, జూన్ 19 : మండలంలోని మంగళపల్లి చర్చి వద్ద బుధవారం ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో సీయోను సహవాసం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి పైగా రక్తపరీక్షలు,వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేసినట్లు పాస్టర్ వి. హనోక్ తెలిపారు. శిబిరంలో నిర్వాహకులు జంగ జయరాజు, నకిరేకంటి అంజయ్య, డాక్టర్లు భరత్, అజయ్‌కుమార్, బెలాహ్, మనోజ్ఞ, శ్రీధర్, స్వామి, సామేల్, జానకీరామ్, శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కుల సాధనకు నిరంతర పోరు

- 1104 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు


సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

నల్లగొండ సిటీ, జూన్ 19 : ఉద్యోగుల హక్కుల కోసం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ నిరంతరాయంగా పోరాటం చేస్తున్నదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎస్ఈ కార్యాలయం ఎదుట యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌కో మేనేజ్‌మెంట్ గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. అమలు చేయకపోతే దశల వారీగా ఆందోళన చేపడుతామన్నారు. ఇప్పటికే 50 డిమాడ్లపై నోటీసులు అందజేసినా ఒక్క డిమాండ్ పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు, అడ్వయిజర్ జనార్దన్‌రెడ్డి, కంపెనీ అడ్వయిజర్ వేణు, కంపెనీ కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకటయ్య, కార్యదర్శి ఎన్ వెంకటయ్య,జయపాల్‌రెడ్డి శ్రీనివాస్ ఉన్నారు.

వైద్య ఉద్యోగుల హర్షం

నకిరేకల్, జూన్ 19: వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించడంపై ప్రాంతీయ వైద్యశాల నకిరేకల్ ఉద్యోగులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహులు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీవీవీపీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ ఇట్టమల్ల అమృతరావు, వైద్యశాల ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ డి. శోభారాణి, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ అరుణ, నర్సింగ్ సూపరింటెండెంట్ సునిత, బి. యాదమ్మ,రామచంద్రు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రాలీ తగిలి యువకుడు మృతి

- డ్రైవర్ నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్లు బంధువుల ఆరోపణ

రాహుల్ (ఫైల్)

చందంపేట(నేరేడుగొమ్ము), జూన్19 : ట్రాక్టర్ ట్రాలీ తగిలి యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం.. నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గ్రామ సమీపంలోని పుష్కరఘాట్ ప్రాంతం నుంచి వాంకుణావత్ శివ ఇసుక ట్రాక్టర్ లోడ్‌తో వస్తున్నాడు. ఈ క్రమంలోనే అక్కడే వాంకుణావత్ రాహుల్(16)ని ట్రాక్టర్ ఎక్కాల్సిందిగా రమ్మన్నాడు. దాంతో ట్రాక్టర్ ఎక్కే క్రమంలో రాహుల్ ట్రాక్టర్ టైర్ల కింద పడిపోయాడు. గమనించని శివ ట్రాక్టర్ నడుపడంతో ట్రాక్టర్ టైర్ల కింద పడి రాహుల్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.కాగా డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల తమ కుమారుడు మృతి చెందాడని మృతుని తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్, ఎంపీపీ బిక్కునాయక్, మాజీ సర్పంచ్ పాపానాయక్ దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలో మృతదేహాన్ని సందర్శించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

- బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి అభిరామ్

మిర్యాలగూడటౌన్,జూన్19: రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతానికి విద్యాశాఖమంత్రి పదవిని ఎవరికైనా కేటాయించాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభిరామ్ అన్నారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డ్‌లో గల బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపులేని పాఠశాలలను తక్షణమే రద్దుచేయాలని అధిక ఫీజులను వసూలు చేస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పెదమాం భరత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మేడి నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్, దామరచర్ల అధ్యక్షుడు రంగా పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ, జూన్ 19: పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతు ఉన్నందున గురువారం ఉదయం 8 నుంచి 10గంటల వరకు పట్టణంలోని వినోబానగర్, రెడ్డికాలనీ, అశోక్‌నగర్, ముత్తిరెడ్డికుంట, సుందర్‌నగర్, గాంధీనగర్, షాబునగర్, తాళ్లగడ్డ, విద్యానగర్, బంగారుగడ్డ, సీతారాంపురం, శాంతినగర్ కాలనీల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈలు కె.వెంకట్‌రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సికిల్ సెల్ అనీమియాపై అవగాహన ఉండాలి

- గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ప్రియాంక

మాట్లాడుతున్న డీడీ ప్రియాంక

నల్లగొండ, జూన్ 19: సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ప్రియాంక తెలిపారు. సికిల్ సెల్ డే సందర్భంగా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. సికిల్ సెల్ డే సందర్భంగా జూలై 3 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆరోగ్య విభాగం జాతీయ సికిల్ సెల్ అనీమీయా ఎలిమిషన్ మిషన్‌ను ప్రారంభించిందని, 2,047 వరకు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ వ్యాధి ఒక జన్యు కారకం వల్ల వస్తున్నదని, దీని వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తి చేసే జన్యువులు లోపభూయిష్టంగా ఉంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా సికిల్ సెల్ అనిమీయా గిరిజనుల్లో ఎక్కువగా ఉందని, ఈ వ్యాధి విస్తరించకుండా ఉండడానికి జూలై 1, 2023లో ప్రధానమంత్రి మోదీ మిషన్ ప్రారంభించారని తెలిపారు. అనంతరం డీఎంహెచ్ఓ కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా అనేది సైలెంట్ కిల్లర్‌గా ఉంటుందని దీనిని గుర్తించి చికిత్స తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఆర్‌సిఓ సుధాకర్, ఐసిడిఎస్ పీడీ సక్కుబాయి, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజావాణిని సమర్థవంతంగా నిర్వహించాలి

- డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు

మాట్లాడుతున్న డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు

త్రిపురారం, జూన్ 19: మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేకాధికారి బి.శ్రీనివాస్‌రావు అన్నారు. స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను నూటికి 80 శాతం మండలంలో పరిష్కరించే విధంగా చూడాలని, అన్ని శాఖల అధికారులు విధిగా ప్రజావాణిలో పాల్గొనాలని ఆయన అన్నారు. అధికారులు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ విజయకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీఓ కోడిరెక్క రాజేంద్రకుమార్, ఏఈ రవీందర్‌రెడ్డి, ఏపీఎం అశోక్, ఏపీఓ శ్యామల, ఏఓ పార్వతీచౌహాన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాల సీఈఓ, మండల ప్రత్యేకాధికారి బి.శ్రీనివాస్‌రావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.

ప్రజా వాణిని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి : డీఆర్‌డీఓ నాగిరెడ్డి

నిడమనూరు : మండలంలో ప్రతి సోమవారం ప్రజా వాణిని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని డీఆర్‌డీఓ, మండల ప్రత్యేకాధికారి నాగిరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఆదేశానుసారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వాణిని ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరణతో పాటు సంబంధిత శాఖలకు కేటాయించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ జి. వెంకటేశం, వైద్యాధికారి డాక్టర్ మాధవ్ కుమార్, విద్యుత్ ఏ.ఈ, పాలడుగు వెంకటేశం, ఏఓము నికృష్ణయ్య, తుమ్మడం పశువైద్యాధికారి డాక్టర్ మేఘ్యానాయక్, ఏపీ ఎం లక్ష్మీనారాయణ, ఏపీఓ శ్రీ ను, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అధికారులంతా పాల్గొనాలి :జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

మునుగోడు : ఈ నెల 24నుంచి ప్రతి సోమవారం ఎంపీడీఓ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణిలో అధికారులంతా పాల్గొనాలని ప్రత్యేకాధికారి జడ్పీసీఈఓ ప్రేమకరణ్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం మండలంలోని పలు సీడ్స్, ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ కె.పూజ, ఏఓ శ్రీనువాస్‌గౌడ్ పాల్గొన్నారు.

HDFC BANK We understand your world
HDFC బ్యాంక్ లిమిటెడ్
డిమాండ్ నోటీస్
హెడ్ ఆఫీస్: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400 013.
రీజినల్ ఆఫీస్: HDFC బ్యాంక్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, బ్యాంక్ హౌస్, ఇం.నెం. 6-3-246 మరియు 6-3-244/A, 3వ అంతస్తు, రొక్నానా పల్లాడియం, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడే SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

HDFC బ్యాంక్ లిమిటెడ్ నుండి వారు పొందిన రుణ సదుపాయం/లు తిరిగి చెల్లించుటలో విఫలమైన మరియు వారి రుణ ఖాతా **06-04-2024న** నిరర్థక ఆస్తి **(NPA)**గా వర్గీకరించబడిన దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తనఖాదారులకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద **HDFC బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, చివరిగా తెలిసిన వారి చిరునామాలకు (సదరు నోటీసు) **13-06-2024న** సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీ చేశారు. కానీ, వాటిలో కొన్ని అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన, వారికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారులకు తెలియజేయడమైనది.

రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా/రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేదీ & NPA తేదీతో మొత్తం
1. **హాట్‌క్రేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత)**, దాని డైరెక్టర్లచే ప్రాతినిధ్యం వహించబడుతుంది. సర్వే నెం. 148, రామలింగంపల్లి గ్రామం, బొమ్మలరామారం మండలం, నల్లగొండ జిల్లా, తెలంగాణ, ఫోన్ నెం. 040-48513030, ఇ-మెయిల్ ఐడి: taxation@hotcrete.in, hotcrete@gmail.com **మరియు: హాట్‌క్రేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్**, దాని డైరెక్టర్లచే ప్రాతినిధ్యం వహించబడుతోంది, ప్లాట్ నెం. 12, సర్వే నెం. 152/7, ఫ్లాట్ నెం. 101, డెక్కన్ టవర్స్, రాఘవ కాలనీ, ట్రాన్స్‌పోర్ట్ కార్ఖానా, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500 009, ఫోన్ నెం. 040-48513030, ఇ-మెయిల్ ఐడి: taxation@hotcrete.in, hotcrete@gmail.com **మరియు: హాట్‌క్రేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్**, దాని డైరెక్టర్లచే ప్రాతినిధ్యం వహించబడుతోంది, D.No. 6-3-879/B, 2వ అంతస్తు, G.పుల్లారెడ్డి బిల్డింగ్, గ్రీన్ ల్యాండ్స్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 016, తెలంగాణ, ఫోన్ నెం. 04048513030, ఇ-మెయిల్ ఐడి: taxation@hotcrete.in, hotcrete@gmail.com **మరియు: హాట్‌క్రేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్**, దాని డైరెక్టర్లచే ప్రాతినిధ్యం వహించబడుతోంది, ఇం.నెం. 310/A/A, MLA కాలనీ, రోడ్ నెం. 12, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034, తెలంగాణ, ఫోన్ నెం. 040-48513030, ఇ-మెయిల్ ఐడి: taxation@hotcrete.in, hotcrete@gmail.com. 2. **శ్రీ పాడూరి రవికాంత్ రెడ్డి (డైరెక్టర్/గ్యారంటార్)**, **తండ్రి పాడూరి రాంసుందర్ రెడ్డి**, ప్లాట్ నెం. 9, సీతారాం నగర్, డైమండ్ పాయింట్ సమీపాన, సిఖ్ విలేజ్, హైదరాబాద్, తెలంగాణ-500 029, ఫోన్ నెం. 9000012700, ఇ-మెయిల్: ravireddy747@gmail.com. 3. **శ్రీమతి పాడూరు కరుణ (డైరెక్టర్/గ్యారంటార్)**, ప్లాట్ నెం. 9, సీతారాం నగర్, డైమండ్ పాయింట్ సమీపాన, సిఖ్ విలేజ్, హైదరాబాద్, తెలంగాణ-500 029, ఫోన్ నెం. 9701755355, ఇ-మెయిల్: ravireddy747@gmail.com. 4. **శ్రీ శశికాంత్ పాడూరి(డైరెక్టర్)**, ఇం.నెం. 8-2-293/82/L/310/A/A, MLA కాలనీ, రోడ్ నెం. 12, బంజారా హిల్స్, తెలంగాణ-500 034, ఫోన్ నెం. 8977282492, ఇ-మెయిల్: abiskoprojects@gmail.com. 5. **శ్రీ రామ్ సుందర్ రెడ్డి పాడూరు (గ్యారంటార్)**, ఇం.నెం. 8-2-293/82/L/310/A/A, MLA కాలనీ, రోడ్ నెం. 12, బంజారా హిల్స్, తెలంగాణ-500 034, ఫోన్ నెం. 8712363292. 6. **శ్రీమతి శ్వేతా రెడ్డి పెరటి (గ్యారంటార్)**, ఇం.నెం. 8-2-293/82/L/310/A/A, MLA కాలనీ, రోడ్ నెం. 12, బంజారా హిల్స్, తెలంగాణ-500 034, ఫోన్ నెం. 9908224908, ఇ-మెయిల్: hctautoline@gmail.com.	**డిమాండ్ నోటీసు తేదీ: 13-06-2024,** డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం **రూ. 7,44,44,513.27 (ఏడు కోట్ల నలభై నాలుగు లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల పదమూడు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే)** మరియు **31-05-2024** నుండి అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ|| వాటితో, ప్రస్తుతమున్న బ్యాంక్ గ్యారంటీల నుండి వచ్చే బకాయిలు కాకుండా. NPA తేదీ: **06-04-2024.**

క్ర.సం.	స్థిరాస్తి వివరణ	తనఖాదారు
1	**ఆస్తి-1 (SRO బంజారా హిల్స్ (RO) యొక్క రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం. 1288/2002 ద్వారా కవర్ చేయబడినది):** S.R.O. సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్ జిల్లా, బంజారా హిల్స్, రోడ్ నెం. 12 వద్దగల షేక్‌పేట్ మండలం, హకీంపేట గ్రామంలోని సర్వే నెం. 102/1కు సంబంధించిన వార్డ్ నెం. 12, బ్లాక్-J, T.S. నెం. 1/పార్ట్ మరియు 2/పార్ట్‌లో 600 చ.గజాలు లేదా 501.6 చ.మీటర్ల విస్తీర్ణం, నెం. 293/82/L/310/A/A (ఇం.నెం. 8-2-293/82/L/310/A/A) కలిగిన ఆవరణ యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 310/A, దక్షిణం: ప్రభుత్వ ఖాళీ భూమి, తూర్పు: 40' వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం. 311/A శ్రీ రంగారెడ్డికి చెందిన ఇల్లు.	శ్రీ పాడూరు రామ్ సుందర్ రెడ్డి
2	**ఆస్తి-2 (SRO మిర్యాలగూడ యొక్క రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 2679/2015(1) ద్వారా కవర్ చేయబడినది):** తెలంగాణ రాష్ట్రం, నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ టౌన్, గ్రామం మరియు మండలం & మున్సిపాలిటీ, బంగారుగడ్డ వద్దగల, బ్లాక్ నెం. 7, సర్వే నెం. 956/^Fలో, ప్లాట్ నెం. 7పై 6557 చ.అడుగుల బిల్టప్ ఏరియా, 473.58 చ.గజాలు లేదా 395.91 చ.మీటర్ల విస్తీర్ణం, మున్సిపల్ డోర్ నెం. 7-400/B/2 కలిగిన ఇల్లు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: జింగిరాల సైదమ్మకు చెందిన భూమి, దక్షిణం: U.సైదిరెడ్డికి చెందిన ప్లాట్ నెం. 8పై ఇంటి నెం. 7-400/B/1, తూర్పు: 24' వెడల్పు రోడ్, పడమర: పాడూరి శ్రీనివాస్‌కు చెందిన ప్లాట్ నెం. 11పై ఇంటి నెం. 7-400/B/3.	శ్రీ పాడూరి రవికాంత్ రెడ్డి

ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత, హామీదారు(లు) & తనఖాదారు(ల)ను కోరడమైనది, లేనియెడల SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద 60 రోజులు దాటిన తరువాత తదుపరి చర్య తీసుకోబడును. సెక్యూరిటీలను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13లో సబ్-సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారు(లు)ను కోరడమైనది.
తేది: 20-06-2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం: హైదరాబాద్ **HDFC బ్యాంక్ లిమిటెడ్**